జూనియర్ ఇంటర్ - ఎకనామిక్స్

విలువ, పంపిణీ సిద్ధాంతాలు, జాతీయాదాయం



కె. జనార్దన్ రెడ్డి
చైర్మన్, రాయల్ విద్యా సంస్థలు,
హైదరాబాద్

7. Quasi Rent - కృత్రిమ భాటకం

A. The income derived from machines and other man made appliances of production in the short run is the Quasi rent. It is the short run earnings of the capital equipment like machinery and buildings it appears in the short period.
ఈ భాటకం భావనలను మార్షల్ ప్రవేశపెట్టారు. మానవ నిర్మితమైన యంత్రాలు, భవనాలకు చెల్లించే ధర 'కృత్రిమ భాటకం'. స్వల్పకాలంలో వీటి డిమాండు పెరిగినా సప్లయ్ వెంటనే పెంచడానికి వీలుండదు. కాబట్టి డిమాండు ధర పెరిగి యజమానులకు కొంత అదనపు ఆదాయం లభిస్తుంది.

9. Real Wages - వాస్తవిక వేతనం

A. The amount of goods and services that can be purchased with the money wages at any particular time is called real wages. It is the amount of purchasing power received by the worker through his money wages.
Real wages = Money wages/Price
ద్రవ్యరూపంలో శ్రామికుడికి చెల్లించే ద్రవ్య వేతనానికి ఉండే కొనుగోలు శక్తిని వాస్తవిక వేతనం అంటారు. వాస్తవిక వేతనం అంటే ద్రవ్య వేతనంతో కొనుగోలు చేయగలిగిన వస్తు సేవల సముదాయం. దీన్ని అనేక అంశాలు ప్రభావితం చేస్తాయి.
వాస్తవిక వేతనం = ద్రవ్య వేతనం/ధరలు

11. Net Interest - నికర వడ్డీ

A. Net or pure interest is the reward for the services of capital alone.
Net interest = Gross interest–reward for management — insurance against risk — payment for inconvenience.
నికర వడ్డీ అంటే మూలధనాన్ని సప్లయ్ చేసిన వ్యక్తికి ఉత్పత్తి కార్యక్రమంలో మూలధనాన్ని ఉపయోగించుకున్నందుకు మాత్రమే చెల్లించే ప్రతిఫలం. ప్రభుత్వ బాండ్లు, ప్రభుత్వ రుణాల మీద చెల్లించే వడ్డీ 'నికర వడ్డీ' మూలధనానికి పూర్తి గమన శీలత ఉంటే నికర వడ్డీ అన్ని ప్రాంతాల్లో సమానంగా ఉంటుంది.
నికర వడ్డీ = స్థూల వడ్డీ – నిర్వహణా వ్యయం – నష్ట భయానికి బీమా – అసౌకర్యానికి ప్రతిఫలం

12. Gross Profit - స్థూల లాభం

A. In ordinary language profit means gross profit. It is the amount left to the organiser after deducting cost of production from revenue.
Gross profit = Net profit + Depression + implicit cost (implicit rent, implicit wages & implicit interest) + normal profits + wind fill profits.
వ్యవస్థాపకుడికి ఉత్పత్తి చేసిన మొత్తం వస్తు రాశిని విక్రయిస్తే వచ్చిన రాబడి నుంచి ఒప్పందం ప్రకారం ఉత్పత్తి సాధనాలకు ప్రతిఫలాలు, మూలధనంపై తరుగుదల పోగా మిగిలేదే 'స్థూలలాభం'. స్థూల లాభంలో ఉండే అంశాలు.
1. ఉత్పత్తి కార్యక్రమంలో తన సొంత సాధనాలైన భూమి, మూలధనం ఉపయోగించినప్పుడు వాటికి చెల్లించాల్సిన ప్రతిఫలాలు.
2. ఉత్పత్తి సాధనాల తరుగుదల
3. అసాధారణ లాభాలు

13. National Income - జాతీయాదాయం

A. The total value of good & services produced in a country in a year is called National Income. It implies the income received by people of the country.
దేశంలోని వ్యక్తుల, సంస్థల ఆదాయ మొత్తమే జాతీయాదాయం. దేశ ఆర్థిక స్థితిలోని పెరుగుదల ప్రభావాలను పరిశీలించడానికి జాతీయాదాయం ప్రామాణికం. ఒక ఆర్థిక వ్యవస్థలో సంవత్సర కాలంలో ఉత్పత్తి అయిన వస్తు సేవల మొత్తం జాతీయాదాయంగా భావించవచ్చు.

14. Per capita Income - తలసరి ఆదాయం

A. Average income of each person in the country is called per capital income. It can be derived by dividing the National Income with countries population.
Per capita income =
National income/Population
జాతీయాదాయాన్ని దేశంలో ఉన్న జనాభాతో భాగిస్తే వచ్చేదే 'తలసరి ఆదాయం'
తలసరి ఆదాయం = జాతీయాదాయం/దేశ జనాభా

15. G.N.P. - మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి

A. It is the total value of all final goods and services produced by the people of a country. Who produced is important than where it is produced. In calculating the GNP double counting must be avoided. It can be expressed as
GNP = C + I + G + (X - M) + Net factor Income from abroad
C = Consumption (total amount of goods and services purchased by consumers)
I = Gross National investment (which includes public and private investments)
G = Government expenditure
X = Exports
M = Imports
(X–M) = Net foreign trade
N = Net Income from Abroad
సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి చేసిన వస్తు సేవల మొత్తం విలువను స్థూల జాతీయోత్పత్తి అంటారు. స్థూల జాతీయోత్పత్తిపై ధరల ప్రభావం కూడా ఉంటుంది. భౌతిక ఉత్పత్తి పెరగకపోయినా ధరలు మారితే స్థూల జాతీయోత్పత్తి మారుతుంది.
మార్కెట్ ధరలో స్థూల జాతీయోత్పత్తి (GNP at market prices)
GNP= C + I + G + (X–M) + విదేశాల నుంచి వచ్చే నికర ఆదాయం
C = వినియోగం
I = సమగ్ర దేశీయ పెట్టుబడి
G = ప్రభుత్వ వ్యయం
X = ఎగుమతులు
M = దిగుమతులు